క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా 11కేవీ సీఎంఆర్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లెనిన్‌నగర్ సబ్‌స్టేషన్ ఏఈ సిహెచ్.నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్‌గృహకల్ప, న్యూ మారుతీనగర్, వైఎస్ఆర్‌కాలనీ, జయశంకర్‌కాలనీ, గాంధీనగర్, వసంత విహార్, లిబ్రా ఎన్‌క్లేవ్, జనప్రియ విల్లాస్, చంద్రవిహార్, మారుతీనగర్, సీఎంఆర్, సీవైఆర్ కాలనీ, బీఆర్ఆర్ కాలనీ, వెంకటాద్రి నివాస్ కాలనీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని వివరించారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఆదర్శనగర్, విశాలాంధ్ర ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉ. 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు. 11కేవీ సాయికాలనీ, ఆలిండియా రేడియో కాలనీ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉ.11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు. 11కేవీ మమతానగర్ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపోతుంది.

చైర్మన్ కృషితోనే జల్‌పల్లి అభివృద్ధి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది కృషితో పట్టణం ప్రగతి పథంలో దూసుకుపోతుందని స్థానిక నాయకుడు, సోషల్ వర్కర్ మహ్మద్ ఫర్హాన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి అహ్మద్ సాది ఈ ప్రాంత అభివృద్ధికి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు మంజూరు చేసే లా కృషి చేశారని తెలిపారు. మంత్రి సబితారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని జల్‌పల్లి, పహాడీషరీఫ్, కొత్తపేట, బాలాపూర్ గ్రామాల్లో ప్రస్తుతం కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, డ్రెయిన్ బాక్స్ నిర్మాణ పనులు కొనసాగు తున్నాయన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పనులు త్వరగా పూర్తయితే ప్రజలకు ఇబ్బందులు తొలగిపోనున్నాయని వివరించారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న కార్తీక్‌రెడ్డి

మహేశ్వరం: మండలంలోని హర్షగూడలో అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయాల్లో అమ్మవార్లకు అభిషేకం, హారతి, కుంకుమార్చన, మంత్రపుష్పం, పుష్పలంకరణతో పాటు పలు ప్రత్యేక పూజలు చేశారు. బోనాల ఉత్సవాలకు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు, మంత్రి తనయుడు పి.కార్తీక్‌రెడ్డి హాజరై గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం గ్రామస్తులు కార్తీక్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాండునాయక్, ఉప సర్పంచ్ జె.రవి నాయక్, ఎంపీటీసీ సభ్యుడు విజయ్‌కుమార్, వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

తలకొండపల్లి: ఈ నెల 22న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉ.10.30 గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పోచమ్మతల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం రూరల్: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పోచమ్మతల్లికి తన స్వగ్రామం ఎలిమినేడులో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. సీఎం కేసీఆర్ నేడు ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా ప్రకటించడం, మొదటి జాబితాలో ఆయన పేరు రావడంతో ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఆయనతో పాటు న్సిపాలిటీ వైస్ చైర్మన్ యాదగిరి, యాచారం మాజీ జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, నిట్టు జగదీష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్‌లో..

స్ఫూర్తి ప్రదాతకు ఘన నివాళి

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఆయన విగ్రహాలకు ప్రజలు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కేక్‌కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.. అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



మహేశ్వరం: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

పార్టీ నాయకుడు కార్తీక్ రెడ్డి



శ్రీరాంకాలనీలో పర్యటిస్తున్న కార్తీక్‌రెడ్డి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీలో ఆదివారం బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పర్యటించారు. స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఆయన కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిత్యా ఎన్‌క్లేవ్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మంత్రి సబితారెడ్డి కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి జల్‌పల్లిని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, జనార్దన్, షేక్‌జహంగీర్, లక్ష్మీనారాయణ, శంకర్, సుధాకర్‌గౌడ్, అర్జున్, నాగభూషణం, మారుతీ పాల్గొన్నారు.

మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా పాండుగౌడ్



పాండుగౌడ్‌ను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

కందుకూరు: కందుకూరు మండల గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా పులిమామిడికి చెందిన అనేగౌని పాండుగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఆదివారం మండల కేంద్రంలోని సీతారామశాస్త్రి ఫంక్షన్‌హాల్‌లో గౌడ సంఘం నాయకులు సమావేశమై అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రకటించారు. గౌడ సంఘం ఉపాధ్యక్షుడిగా రాజుగౌడ్(కొత్తూర్), ప్రధానకార్యదర్శిగా సరికొండ వెంకటేష్‌గౌడ్(తిమ్మాపూర్)ను ఎన్నుకున్నారు. పాండుగౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి రావడానికి కారణమైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం సీనియర్ నాయకులు నర్సింహాగౌడ్, మహేశ్‌గౌడ్, అశోక్‌గౌడ్, రమేష్ గౌడ్, యాదయ్యగౌడ్, శ్రీరాములుగౌడ్, వెంకటేష్ గౌడ్, శంకరయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, పాల్గొన్నారు.

సమాజ సేవతోనే గుర్తింపు



కడ్తాల్: మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఇతర నాయకులు

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

కడ్తాల్: సమాజ సేవతోనే గుర్తింపు, గౌరవం లభిస్తాయని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ జన్మదినం పురస్కరించుకుని, మండల కేంద్రంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డితో కలిసి జెడ్పీటీసీ మొక్కలు మొక్కలు నాటి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి వేలాదిమందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్, అనితారెడ్డి మాట్లాడుతూ.. రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశరథ్‌నాయక్ పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కరోనా కష్టకాలంలో వేలాది మందికి నిత్యావసర సరుకులతో పాటు, వైద్య సేవలను అందించి పేద ప్రజలకు అండగా నిలిచారని ఆయన సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్‌లు ఈట గణేశ్, బాలాజీసింగ్, జెడ్పీటీసీలు విజితారెడ్డి, అనురాధ పత్యానాయక్, తన్వీరాజ్, విశాలరెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్త, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు బంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహ రెడ్డి, తులసీరాంనాయక్, ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్, గోపాల్, ,మంజుల చంద్రమౌలి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ ఉన్నారు.

ఘనంగా నాభిశిలా పునఃప్రతిష్ఠ ఉత్సవాలు



పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: రాయపోల్‌లో నాభిశిలా పునఃప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా ప్రజలు జరుపుకొంటున్నారు. మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తుండటంతో గ్రామమంతా జనాలతో సందడిగా మారింది. ప్రతి ఇల్లు ఆడబిడ్డలతో, బంధువులతో కళకళలాడుతుంది. ఉత్సవాల్లో పాల్గొనేందుకు వివిధ రాజకీయ పక్షాల నేతలు, ప్రజాప్రతినిధులు గ్రామానికి వస్తున్నారు. ఆదివారం మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు గ్రామానికి తరలివచ్చి బొడ్రాయిని దర్శించుకున్నారు. కార్యక్రమం సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, ఎంపీటీసీలు జ్యోతి, శ్రీశైలం, మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్, వివిధ రాజకీయ పక్షాల నేతలు ఉత్సవాల్లో పాల్గొంటున్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం: జక్కిడి



నందనవనంలో పర్యటిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

హస్తినాపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఎల్‌బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం, వాంబే కాలనీల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎక్కడాలేని అభివృద్ధి చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని, వర్షం వచ్చినప్పుడు హస్తినాపురంలోని కాలనీలు ముంపునకు గురై ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూస్తే ఆయన చేసిన అభివృద్ధి ఏమిటో తెలుస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.శశిధర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, సాయిరాంరెడ్డి, నర్సింహ, మహేశ్, కృష్ణ, శ్రీనునాయక్, లలితగౌడ్, రమేశ్‌నాయక్, గోపాల్‌నాయక్, రాజు, శ్రీను, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు మెగా వైద్య శిబిరం

తలకొండపల్లి: మండలంలోని చుక్కాపూర్ జిల్లా పరిషత ఉన్నత పాఠశాలల్లో ఎమిరెడ్డి మాధవరెడ్డి, భారతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు రియలిస్టు పాండురంగారెడ్డి, ఆమనగల్లు లయన్స్‌క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 22న మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ పీఆర్‌ఓ పాషా, క్యాంపు చైర్మన్ ఏమిరెడ్డి శేఖర్‌రెడ్డిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక, తాత్కాలిక రోగాలతో పాటు, జనరల్ వ్యాధులను పరీక్షించి మందులను పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గూడులేని పేదలకు ఆర్థిక సాయం

తలకొండపల్లి: ప్రకృతి వైపరీత్యాలకు కుదేలైన కుటుంబాలను ప్రముఖ సంఘ సంస్కర్త నారెడ్డి ప్రశాంత్‌రెడ్డి అండగా నిలబడ్డాడు. వర్షానికి కూలిపోయిన ఇండ్లను పరిశీలించి అర్హులకు ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని జూలపల్లికి చెందిన ఎండీ జానీ ఇల్లు ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయింది. ప్రశాంత్‌రెడ్డి ఆదివారం జూలపల్లికి వెళ్లి ఇంటిని పరిశీలించి తక్షణ సహాయంగా జానీకి నారెడ్డి ప్రశాంత్‌రెడ్డి రూ.15000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువకులు ఉన్నారు.

ఘనంగా ప్రత్యంగిరా హోమం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం లోని ఆదిపరాశక్తి ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, మూలమంత్ర జపం అనంతరం హోమం నిర్వహించారు. ఆలయ ధర్మాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఇక్కడ ఎండుమిర్చితో హోమం నిర్వహించామని, ఈ హోమం వల్ల కోరికలు నెరవేరటంతోపాటు, దోషాలు తొలగిపోతాయన్నారు.ఇందులో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారన్నారు.

జవాన్ శేఖర్‌కు నివాళి

షాద్‌నగర్‌రూరల్: వీరజవాన్ శేఖర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ యువనాయకుడు మురళీయాదవ్ అన్నారు. లడ్డాఖ్‌లో ఆర్మీవాహనం లోయలో పడిన ఘటనలో ఆదివారం వీరమరణం పొందిన జవాన్ శేఖర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పట్టణ ముఖ్యకూడలిలో ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్మీజవాన్ శేఖర్ అకాల మృతి బాధాకరమని అన్నారు. శేఖర్ మరణ వార్త కలచి వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కొందూటినరేందర్, వైస్‌చైర్మెన్ ఎంఎస్ నటరాజ్, నాయకులు మన్నెనారాయణయాదవ్, లక్ష్మణ్‌నాయక్, వెంకట్‌రాంరెడ్డి, కిషోర్, సాయిప్రసాద్ యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇక్కట్లు

- నాలుగు లేన్ల రహదారిగా మారినా తప్పని ఇబ్బందులు
- రోడ్డుపైనే వాహనాల పార్కింగ్
- నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్

యాచారం: మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషితో మూడేళ్ల కింద సాగర్‌రోడ్డు విస్తరణలో భాగంగా యాచారం మండల కేంద్రంలో డివైడర్‌తో పాటు నాలుగు లైనల రహదారిగా మారింది. రోడ్డు విస్తరణతో ఇక మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఉండదని అంతా భావించారు. కొన్నాళ్ల పాటు ట్రాఫిక్ సమస్య లేదు.. ప్రస్తుతం మళ్లీ పాత పద్ధతే కొనసాగుతోంది. రెండు, మూడేళ్ల కాలంలో యాచారం మండల కేంద్రం వ్యాపారపరంగా ఎంతో అభివృద్ధి చెందింది. వ్యాపారులు పెద్ద, పెద్ద బంగ్లాలు నిర్మించడంతో పాటు హోటళ్లు, బట్టల దుకాణాలు, హార్డ్‌వేరు తదితర వ్యాపార సంస్థలు పుట్టుకొచ్చాయి. దీంతో మళ్లీ ట్రాఫిక్ సమస్య మొదటి కొచ్చింది. కార్లు, బైకులను రోడ్డుపైనే నిలుపుతున్నారు. సాగర్‌రోడ్డుపై నిత్యం వేలాది వాహనాల రాకపోకలు సాగిస్తాయి. అంబేద్కర్ చౌరస్తా నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారు.

అంబేద్కర్ చౌరస్తా వద్దే బస్‌స్టాప్..

సాగర్‌రోడ్డుపై యాచారం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్‌స్టాప్ ఉన్నప్పటికీ ఆర్టీసీ డ్రైవర్లు అంబేడ్కర్ చౌరస్తా వద్దనే బస్సులు నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటూ...దించుతున్నారు. చౌరస్తాకు ఇరువైపులా దుకాణాలు ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యకు తోడు ఆర్టీసీ బస్సులు నిలపడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. రూ. 25 లక్షల నిధులతో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లి, వచ్చేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ప్రయాణికుల ఇబ్బందులు తప్పవు. ఆ దిశగా అధికారులు కృషి చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. యాచారం మండల కేంద్రంలో 20 ఏళ్ల కింద ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించారు. ఆ రోజుల్లో బస్టాండ్‌కు సమీపంలో ఇంటి నిర్మాణాలు జరగలేదు. ప్రస్తుతం బస్టాండ్ సమీపం, చుట్టు పక్కల ఇంటి నిర్మాణాలు, వ్యాపార దుకాణాలు వెలిశాయి. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను వాడుకలోకి తీసుకురావాలి. అలాగే, పోలీస్ అధికారులు, గ్రామ పంచాయతీ రోడ్డుపై అక్రమ నిర్మాణాలను తొలగించి, వాహనాలను రోడ్డుపైన పార్కింగ్ చేయకుండా చూడాలి.



రోడ్డుపైనే వాహనాల పార్కింగ్



నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్

అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం



మండల కేంద్రంలో రోడ్డుపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం. వాహనాలు రోడ్డుపైన ఆపకుండా పోలీసులు కృషి చేయాలి. ఆర్టీసీ అధికారులను కలిసి బస్టాండ్‌ను వాడుకలోకి తెచ్చేలా కృషి చేస్తా. చిరు వ్యాపారులు కూడా రోడ్డుపై ఉండకుండా చూడాలి.

– ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్, యాచారం

రాజకీయంగా ఎదుర్కోలేకనే దాడులు

దేప భాస్కర్‌రెడ్డి



శివప్రసాద్‌ను పరామర్శిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

హుడాకాంప్లెక్స్: రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగంగానే సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కుళ్ల శివప్రసాద్‌పై ప్రత్యర్థులు దాడి చేశారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన శివప్రసాద్‌ను భాస్కర్‌రెడ్డి, కొత్త మనోహర్ రెడ్డి, చిగురింత పారిజాత నర్సింహరెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శివప్రసాద్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విధమైన సంఘటనలు సమాజానికి చెడు సంకేతాలు చూపుతాయని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని అన్నారు.

సీడబ్ల్యూసీలో వంశీచంద్‌రెడ్డికి స్థానం

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ హర్షం



కడ్తాల్: కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ)లో ప్రత్యేక ఆహ్వానితుడిగా, పార్టీ అధిష్టానం స్థానం కల్పించడం హర్షణీయమని, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీ అధిష్టానం గుర్తిస్తుందన్నారు. ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, కల్వకుర్తి శాసనసభ్యుడిగా, మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీగా, ఏఐసీసీ కార్యదర్శిగా, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన, పార్టీకి విధేయుడిగా ఉంటూ సమర్థవంతంగా పార్టీ అభివృద్ధికి వంశీచంద్‌రెడ్డి కృషి చేశారని అన్నారు. పార్టీలో ఉన్నత బాధ్యతలు అప్పగించడం పట్ల, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరఫున పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు, వంశీచంద్‌రెడ్డికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

మండలాన్ని సాధించి తీరుతాం

వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి



దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు, తదితరులు

తలకొండపల్లి: మండలంలోని గట్టుఇప్పలపల్లిలో గత 49వ రోజులుగా దీక్షలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడంలేదని వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. మండల ఏర్పాటుకు కావాల్సిన వనరులు, సదుపాయాలు అన్ని ఉన్నా మండలం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చిత్తశుద్ధి లోపించడం కారణంగానే మండలం ఏర్పాటు కావడం లేదని ఆరోపించారు. మండలం కావాలని ఇటీవల సర్పంచ్, ఉప సర్పంచ్‌లతో పాటు, వార్డు సభ్యులందరు మూకుమ్మడిగా రాజీనామాలు చేసినా ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదని వాపోయారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగమ్మ, మైసయ్య, దామోదర్, డేవిడ్, కృష్ణాజీ, ఎల్లోజి, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, చెన్నయ్య, ముత్యాలు, లింగయ్య, రేణురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



దశరథ్ నాయక్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మంచాల: నియోజకవర్గంలోని ప్రజలందరికి అండగా ఉంటామని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. లోయపల్లి గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్ నాయకుడు కొర్ర దశరథ్‌నాయక్ తల్లి మరణించింది. ఆదివారం ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి దశరథ్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న ప్రజలకు తాము అండగా నిలుస్తామని తెలిపారు. కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచి వారికి మనోధైర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్, యాచారం మండల అధ్యక్షుడు కె. రమేష్, మంచాల యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా, నాయకులు పాల్గొన్నారు.